# ఊబి

రచన:
శ్రీ చింతూరి మల్లిబాబు



ఆ మధ్యన ఒక పెళ్ళిలో సుందరాన్ని కలుసుకున్నాను.

అతన్ని కలుసుకోక ఇటీవల చాలా కాలమైంది. సుందరం అసలు ఆ పెళ్ళికి వస్తాడని కూడా అనుకోలేదు నేను. అయితే అతను వచ్చాడు. అతని గురించి నాకు కొన్ని సందేహా లున్నాయి. అతనితో ముఖాముఖీ మాట్లాడి, ఒక నిర్ణయానికి రావచ్చు ననిపించింది.

సుందరం చాలా కాలం నిరుద్యోగిగా వుండి, తరువాత ఉద్యోగంలో చేరి, ఊరు విడిచి వెళ్ళి పోయాడు. ఆ తరువాత సాదారణంగా ఇటు రావడము మానేశాడు. ఎప్పుడో ఒకనారి అకస్మాత్తుగా వచ్చినా, ఆ వమయంలో అక్కడ అందుబాటులో ఉన్న ఏ కొద్దిమంది బంధువుల్నో, మిత్రుల్నో కలవడం, ఆ వెంటనే వెళ్ళిపోవడం జరుగుతుంది. అందువల్ల చాలామంది స్నేహితులకి, బంధువులకి అతని పరిస్థితి అర్థం గాకుండా పోయింది. అందుకని వాళ్ళంతా ఎంతో ఆశాభంగం చెందారు. అతనిపట్ల రకరకాల అపోహలు కూడా పెంచుకున్నారు. సుందరంలో మునుపటి మంచితనం లోపించిందనీ, అహంభావం పెరిగిపోయిందనీ అనుకోసాగారు.

* * *

సుందరం మా ఊళ్ళోనే పుట్టి పెరిగాడు. అతనిది సామాన్యమైన రైతు కుటుంబం. అవకాశ మున్నంతవరకు చదువుకున్నాడు. అన్నిట్నీ మించి అతని సౌందర్యం, స్నేహప్రవృత్తీ అందరికీ అభిమాన పాత్రమైంది. అందుకే అతనంటే వాళ్ళకంత ఆదరణా, గౌరవమూనూ। సుందరానికి వెంటనే ఉద్యోగం దొరకలేదు. అందుకు గత్యంతరం లేక కొంతకాలం వ్యవసాయం కూడా చేశాడు అందులో కూడా ఏమీ కలిసి రాలేదు. అంతా నష్టమే। ఆ తరువాత వ్యవసాయానికి స్వస్తి చెప్పి, మళ్ళి ఉద్యోగ ప్రయత్నాలు సాగించాడు.

సుందరం నిరుద్యోగంతో బాధ పడుతున్నప్పుడు చాలా మంది స్నేహితులు, బంధువులు, అభిమానులు ఎంతో సానుభూతి చూపించారు. అంతేగాక తమకు చేతనైన సహాయ సహకారాలు కూడా అతనికి అందించారు. కాని సుందరం మాత్రం ఉద్యోగం రాగానే, దూరంగా వెళ్ళిపోయి ఎక్కడో ఉద్యోగం చేస్తూ, ఇక్కడి వాళ్ళందర్నీ, మరచిపోయినట్లు ప్రవర్తించ సాగాడు. సుందరం ఎందుకిలా మారిపోయాడో నా కర్థం కాలేదు. అయితే ఇప్పుడతని అంతస్తు మారింది! దానితోబాటే అతని అభిప్రాయాలు కూడా మారిపోయా యేమో।

ఇలాంటి పరిస్థితిలో సుందరాన్ని ఆ పెళ్ళిలో తలవని తలంపుగా కలుసుకోవడం జరిగింది. అతను భార్యా పిల్లలతో ఈ పెళ్ళికి వచ్చాడు. ఆ రావడం కూడా అంత ముందుగా కూడా రాలేదు. పెళ్ళి ముహూర్తానికి కొన్ని గంటలు ముందు మాత్రమే వచ్చాడు

సుందరం లోగడ కంటే కొంత లావయ్యాడు. మనిషి నిరాడంబరంగా, నిదానంగా వున్నాడు. పూర్వపు ఉత్సాహము కానీ, ఉద్వేగం కానీ లేవు మనిషి గంభీరంగా, శాంతంగా అవుపించాడు. అందరితో స్నేహంగా, ఆదరంగా మాట్లాడుతున్నాడు పూర్వంలాగే.

అతని భార్య చాలా కలుపుగోలు మనిషిలా వుంది. బంధువులతోటి, పరిచయస్తులతోటి చాలా మర్యాదగా, ఆప్యాయంగా మాట్లాడుతోంది. పిల్లలు ముగ్గురు-ముత్యాల్లా ఉన్నారు అందరితో కలిసి పోయి చలాకీగా, అన్యోన్యంగా తిరిగేస్తున్నారు,

మందరంమ కొందరు కుశల ప్రశ్నలు వేస్తున్నారు, కొందరు పరాచకాలు ఆడుతున్నారు, కొందరు వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. అయినప్పటికీ అతను నిర్లిప్తంగా, నిరావేశంగా, వాళ్ళకి సమాధానాలు చెప్తున్నాడు.

నేను కూడా వెళ్ళి అందులో కలిశాను. సుందరం అల్లంత దూరంలో నన్ను చూసి, గబగబా నా దగ్గరికి వచ్చి, నన్ను పలకరించి, ఆనందంగా నాతో కరచాలనం చేశాడు. అతనిలో కృత్రిమత్వం కానీ, గర్వం కానీ యే మాత్రం నాకు కనిపించడం లేదు. స్నేహభావం, నిర్మలత్వమే గోచరిస్తున్నాయి. ఇటువంటి ఉత్తముడయిన సుందరంపట్ల వీళ్ళంతా చేసే విమర్శలు అర్థం లేనివీ, అనవసరమైనవీ అనిపించాయి.

* * *


పెళ్ళి, రాత్రి ఎనిమిది గంటలకే అయిపోయింది. మిగతా తంతు జరుగుతుంది. ఒకవైపు అతిథులకు విందు ప్రారంభమైంది. మొదటి రౌండ్‌లోనే నేను, సుందరం భోజనాలకి కూర్చున్నాం. సుందరం ఇప్పుడంత ఉల్లాసంగా లేడు. ఏదో ఆలోచిస్తున్నాడు. కొంచెం కించపడ్డట్టు న్నాడు. ఇంతకుముందు అతన్ని పలకరించిన వాళ్ళ విమర్శలు, వ్యాఖ్యలు అతన్ని కలతపెట్టి వట్లున్నాయి. సుందరాన్ని ఆ పరిస్థితిలో చూస్తూంటే నాకు చాలా బాధ అనిపించింది.

భోజనాల అనంతరం ఇవతలికి వచ్చి, పెళ్ళి షామియానా కింద దూరంగా ఒక చివర కుర్చీల్లో కూర్చున్నాం మే మిద్దరం. ట్యూబ్‌లైట్ల కాంతిలో, ఆడంబరంగా తిరుగుతున్న అతిథుల ఆర్భాటంలో ఆ పెళ్ళి ఇంటి ఆవరణ ఎంతో శోభాయమానంగా వుంది. అటువంటి అద్వితీయమైన ఆనంద వాతావరణంలో సుందరం మాత్రం అన్యమనస్కంగా, ఆందోళనగా కనిపించాడు.

"ఏం సుందరం, ఈ మధ్యన మన వూరు రావడమే మానేశావ్? వచ్చినా మాకు కలవకుండానే వెళ్ళిపోతున్నావ్? మమ్మల్నందర్నీ మరిచిపోయావా ఏమిటి? లేక ఉద్యోగవిధుల్లో తీరిక లేక పోతుందా?" అంటూ అసలు విషయంలోకి దించాను.

"అలా ఎప్పటికీ అనుకోకు సూర్యం! నేను ఎవర్నీ మరిచిపోలేదు. ఉద్యోగ విధుల్లో పడి............" అతను మామూలుగా తప్పుకో జూశాడు.

"భలేవాడివయ్యా! అందరూ ఉద్యోగాలు చెయ్యడంలా? అంతా నీలాగే స్నేహితుల్నీ, ఆత్మీయుల్నీ



అలక్ష్యం చేసి దూరం చేసుకుంటున్నారా? ఒకవేళ నువ్వు సీనియర్ ఉద్యోగివైతే కావచ్చు. కాని అంత మాత్రాన ఇలా ఉన్న ఊరునీ, చిన్ననాటి సహచరుల్నీ చిన్న చూపు చూడడం చాలా విడ్డూరం సుమా! ఇంతకు ముందు మన వాళ్ళందరికీ నీమీద ఎంత అభిమానం, ఎంత సానుభూతి వుండేవి? ఇప్పుడు నీ ప్రవర్తనవల్ల అనవసరంగా వ్కాళ్ళకి దూర మవుతున్నావ్. అపార్థాలకు గురవుతున్నావు....'' అన్నాను బాధగా, మందలింపుగా.

''నన్ను క్షమించు సూర్యం! మన బంధువులపట్ల, స్నేహితులపట్ల నా మనసులో ఇదివరకున్న భావనకంటే, ఇప్పుడు భిన్నమైన భావన లేదు. అంతే కాదు, లోగడ కంటే ఇప్పుడే వాళ్ళమీద గౌరవం, అభిమానం ఇంకా ఎక్కువ పెరిగాయి కూడా! ఎందుకంటే ఇంత కాలంగా వీళ్ళందరికీ దూరంగా నేను ఎక్కడో ఒక్కన్నే ఒంటరిగా జీవించవలసి రావడమే. అలాంటప్పుడు నాపట్ల వీళ్ళకి ఎన్నో అపోహలు, అపార్థాలూ ఏర్పడ్డాయంది. అందుకు నేను చాలా విచారిస్తున్నాను. అయితే ఇందులో నా బాధ్యత కూడా కొంత ఉన్నదన్నది నా కర్థమవుతోంది. నేను తరుచు యిక్కడికి రాకుండా ఉండడం, వచ్చినప్పుడైనా మనవాళ్ళతో నలుగురితో కలిసి మునపటిలా గడపక పోవడం - నిజంగా నా తప్పే! ఇదీ ఇటీవల నాలో వచ్చిన లోపం! ఇందువల్లే ఇంతా జరిగింది!'' అన్నాడు సుందరం, అనుతాపంగా, సంజాయిషీ యిచ్చుకొంటున్నవాడిలా.

''అయితే నువ్విలా ఎందుకు ప్రవర్తిస్తున్నట్లు?'' నేను అడిగాను.

''ఏం చెయ్యమంటావు సూర్యం! ఇటీవల కొన్ని వ్యక్తిగతమైన బాధలవల్ల, ఇబ్బందులవల్ల, ఇదివరకలా అందరితో హాయిగా కలిసి మెలిసి ప్రవర్తించ లేకపోతున్నాను.''

''నాకు సరిగా అర్థం కావడం లేదు.''

''అయితే విను. నాకు చాలా రోజులకి ఉద్యోగం దొరికినందుకు మనవాళ్ళంతా ఎంతో సంతోషించారు. నాకో జీవనాధారం లభించిందనీ, భవిష్యత్తు పాపీ నడిచిపోతుందనీ వాళ్ళంతా ఆశించారు. అది వాళ్ళ సౌజన్యానికి, అభిమానానికీ నిదర్శనం! అదే సమయంలో నామీద అసూయ చెందిన వాళ్ళు కూడా కొందరు లేకపోలేదు. వాళ్ళే ఆ తరవాత నా ప్రవర్తన సాకుగా తీసుకుని నామీద దుష్ప్రచారం చేశారు. ఇందువల్లే మిగతా వాళ్ళకి కూడా చాలా


మీ కొరకు...

మేము

తయారిస్తున్నాము.

శ్రీ నిత్యా బనియన్లు

* బనియన్లు
* జెట్టీలు
* ఫేన్సీ కలర్ రకాలు

: తయారిందువారు :

Sri Nithya Hosieries
11-C, Ramaiah Colony,
TIRUPUR - 638 602.

Stockists :—

G. K. Banians
Vastralatha, Vijayawada-520 001.

మందికి నా గురించి దురభిప్రాయం లేర్పడ్డాయి. దీనికంతా అసలు కారణం నా ఉద్యోగ జీవితం ... "

ఈనాడు ఉద్యోగ రంగమంతా కిందనుంచి పైదాకా అవినీతిలో నిండిపోయింది. ఇందులో నిజాయితీపరుడూ, అంతరాత్మ ఉన్నవాడూ ఇమడలేడు. నా ఉద్యోగం మరి క్లిష్టమైంది. ప్రజలకీ అధికారులకీ మధ్య కీలకంగా వుంటుంది. లంచాలు తీసుకుని ప్రజాద్రోహం చెయ్యలేను. అధికారులకి ముడుపులు పట్టజెప్పకుండా, వాళ్ళ ఆగ్రహానికి గురికాలేను. ఈ విధంగా ఇరువర్గాల మధ్య సమన్వయం కుదుర్చుకోలేక నేను ఎంతో సతమతమై పోతున్నాను. ఇందుమూలంగా ఎన్నో కష్టాలకి, ఎన్నో నష్టాలకి గురి అయ్యాను. అందువల్ల ఎంతో ఆత్మఖేదం అనుభవిస్తున్నాను ;

ఇలా ఆత్మ వంచనతో, అశాంతితో ఎంత కాలం బ్రతకాలి? ఈ ఉద్యోగ శృంఖలాల్ని వదిలించుకొని, స్వేచ్ఛా ప్రపంచంలోకి హాయిగా వెళ్ళిపోవా లనిపిస్తుంటుంది అప్పుడప్పుడు. కాని ఇన్నాళ్ళకు, యిప్పుడు భార్యాపిల్లలతో, ఈ పరిస్థితిలో - ఉన్న ఒక్క ఆధారమూ అయిన ఈ ఉద్యోగం వదులుకొని, అవతలికి వెళ్ళి వెంటనే ఎలా బ్రతకగలం అనిపిస్తుంది మళ్ళీ. అందుకే ఈ ఉద్యోగ జీవితంలో ఎన్ని కష్టాలున్నా, ఎన్ని నష్టాలున్నా, నెలనెలా ఎంతో కొంత జీవన భృతి యించుమించు నికరంగా లభిస్తున్న దన్న ఆశతో దీనితో రాజీపడి జీవించాల్సి వస్తోంది. అంతకు మించి ఈ ఉద్యోగ నిర్వహణలో నాకింకే సంతృప్తి లేదు. ఇందు చేరి, ఇంత కాలమైనా, సంపాదించిందేమీ లేకపోయినా స్వేచ్ఛనీ, ప్రతిభనీ పూర్తిగా పోగొట్టుకున్నాను. ప్రస్తుతం నా పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా అయింది.

ఆర్థికంగా నిలదొక్కుకోలేక పోయాను. స్వంత కుటుంబాన్ని సమర్థవంతంగా పోషించుకోలేక పోతున్నాను. సంఘాన్ని మెప్పించలేక పోతున్నాను. ఏ కార్యాన్నీ సాధించలేక పోతున్నాను. చావలేను, బ్రతకలేను ! జీవచ్ఛవంగా తయారైంది నా జీవితం ! ఇందు గురించి ఎవరితో చెప్పుకోవాలి? ఎవరు అర్థం చేసుకుంటారు? అందుకే నాలో నేను కుమిలిపోతూ, నాకై నేనే ఒక చీకటి ప్రపంచాన్ని నిర్మించుకుంటున్నాను. ఎవరితోనూ కలత లేక పోతున్నాను. అందరికీ దూరంగా ఉండిపోతున్నాను.

ఇంతకుముందు నిరుద్యోగిగా ఉన్నప్పుడు ఎన్ని బాధలున్నా, ఎన్ని సమస్యలున్నా ఆత్మ విశ్వాసం ఉండేది. జీవితంపట్ల, సమాజంపట్ల బాధ్యతుండేది. నీతిగా, నిజాయితీగా బ్రతుకుతున్నా ననే ధీమా ఉండేది. అన్నిటినీ మించి స్వచ్ఛమైన స్వేచ్ఛ ఉండేది. కాని ఇప్పు డేముంది? అంతా శూన్యం, బానిసత్వం ... భారం....సమస్యలు ... సంక్షోభం....అవమానాలు ... ఆవేదనలు ఆస్తి లేదు. అప్పులు పెరిగాయి ..."పరువుగల ఉద్యోగమైతే చేస్తున్నాను. దినదిన గండం ! అంతూ దరీ కనిపించడం లేని భవిష్యత్తు అంతా అంధకార బంధురం ! ఇలా యెంత కాలమో ఈ జీవితం ! ఇదొక యావజ్జీవ శిక్షలా వుంది, ఉద్యోగం కాదిది - ఉఃబి !" భారంగా చెప్పుకు పోయాడు సుందరం. అతని కళ్ళు చెమ్మగిల్లాయి. కంఠం రుద్ధమై పోయింది.

అతన్ని చూస్తుంటే నా హృదయం సానుభూతితో తల్లడిల్లిపోయింది.

సుందరం గురించి ఇతరులు అనుకునే విషయాలకీ, వాస్తవంగా అతని జీవన పరిస్థితికీ ఎంత అంతముంది?

ఈనాడు సామాన్యుడైన నిజాయితీపరుడు ఏ రంగంలోనూ సరిగా రాణించలేడేమో ! అతని పాలిటికి ఈ సమాజమూ ఈ ప్రజలూ ఒక శాపమేమో !!

ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన

♦ పాప్‌లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్

♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్

బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనవి.

Phone: 25542

MEXICO KNITTING MILLS

5-F, Stans Road 3rd Street, TIRUPUR-638602.